# దివ్యజ్యోతి

## 1

"ఏరా, గోపూ! అటా సిక్కి పోతున్నవ్ ?-" అని, చద్ది బువ్వ బుజాన మూటగా తగిలించుకొని, ములుగర్రను కిందుమీదుగా బట్టుకొని "దచ్చినం" పొలంబోతున్న ఇసికపాతర్ల గోపన్నను, ఎర్రమాగాణోళ్ళ "సినరామసెంద్రుడు" పలకరించాడు, పనిమాలగా ఎదురొచ్చి.

"లేదే మావా..." అనబోయాడు "యిసికపాతరోళ్ల" సిన్నోడు.

కాని గోపన్న కంఠం శుద్ధమైన మాటల కోసం పెనుగులాడింది; పెదిమలు చలించి, కంఠ వణుకుతో అస్పష్టమైన శబ్దాలు నిశ్శబ్దంగా చేసినాయ్. భుజాన్నుండి సద్దిబువ్వ మూట జారి భూమ్మీదపడ్డది. అయితే గోపన్న కళ్లు మాట్లాడినాయి. జలజల కారిన కన్నీళ్లు 'ముసిలి రామసెంద్రుడి'కి జవాబుచెప్ప సాగినై:

"అరి, పిచ్చికన్నయ్యా, ఏడిస్తే సచ్చింది తిరిగొచ్చుద్దంటరా? పాతలన్నీ మరిసిపోయి మరీ యింకో యిల్లు గట్టడినై.."

రామసెంద్రుడి ఓదార్పుమాటలు పూర్తిగాకముందే గోపన్న ముందుకు సాగిపోయాడు - ముసిలి రామసెంద్రుడు వంగి చద్దిమూట అందించాడు.

## 2

గోపన్న కన్నీళ్ళలో "జీవితమే" వున్నది. అందుండి అతని ఆత్మ మాట్లాడింది. మనస్సు పెనుగులాడింది. ఏవో ఆ అసహాయకుడికి తెలీని రెండు వస్తువులూ పరస్పర సంఘర్షణకు తలపడ్డాయ్. ఒక్క దుఃఖమేనా—ఆ కన్నీళ్ళలో? కాదు. ఎన్నో సమస్యలు—ఇహపరచింతలకు—యోగుల్నీ, వేదాంతుల్నీ, భక్తుల్నీ, దానపరాయణులనూ వీరులనూ— పురిగొల్పిన సమస్యలున్నాయ్. వేమనయోగివలె గోపన్న, దచ్చిన పొలంలో గట్టుమీది తుమ్మసెట్టునీడకింద ముళ్ళమీద కూలబడ్డాడు.

అప్రయత్నంగా తన బుగ్గలమీదికి వేళ్లు పోనిచ్చి తడివి చూసుకొన్నాడు. ఎర్రమాగాణోళ్ళ పెద్దమావ జెప్పిన మాట నిజం. ఇప్పుడు తన బుగ్గలకు, రామసెంద్రుడు మావ బుగ్గలకు అన్నీ పోలికలే.

పొద్దు తిరిగిందాకా అరకదున్నాడు గాని గోపన్నకు ఆకలివేయలేదు. పంటకాలవ ఒడ్డునుండి సద్దిమూట నీళ్ళలో పడి, ఎర్రరేగటితోపాటు కొట్టుకుపోయింది.

## 3

పెద్దరెడ్డిగారింట్లో గోపన్న కమతానికి కుదిరినప్పట్నించీ పెళ్ళి సంబంధాలూ, మనువు మాటలూ ఎక్కువయినై. వెనక పెదిమ విరిచిన ఆరిగ లచ్చన్న, "సోమరి దున్న" అని తిట్టిన తరిగొప్పెబంగం (పరంధామయ్య), ఎకరా రెండుకుంచలు సంపాదించిన ముత్యాలనారయ్య, "పెద్దమడుసుల్లో" జమయిన సినరామసెంద్రయ్యా అంతా "మాపిల్ల నిత్తామంటే మా పిల్లనిత్తామని" ముందుకొచ్చారు. మొదట్లో గోపన్న మనస్సు పరిపరివిధాల "బెదులు"బడి, చివరకు మేనరికమే చేసుకొన్నాడు. మేనరికమంటే అప్ప సీతారాం కూతురు, హనుమాయి. తనకయితే సినరామసెంద్రుడు మామ కూతురు ఆ రెమ్మమీద నే గురి, మొదటినుంచీ; కాని ఏమయిందో, ఏం గుబులు దెరిగిందో జ్ఞాపకంలేని వాళ్ళంతా ఏమేమి బోధలు చేశారో, ఏమోగాని - సివరకు - "అప్పా! అనుమాయిని జేసుకుంటానే" అన్నాడు.

హనుమాయి సన్నగావుంటుంది. నల్లగా నిగనిగలాడేపిల్ల. సురుకంటే సురుకు. నెసింద్రీ—

* * *

పెళ్లికని ఖర్చున బడాల్సొచ్చింది గోపన్న. తోటి కమతిగాళ్ళందరూ పుడికించినందుకేమో.

"అరేయ్, పెద్దరెడ్డిగారికి పరువు బోద్దిరా. నీతలకాయ! పట్టుపంచె లేని పెళ్లేంపెళ్లిరా ?" అని భద్రయ్య.

"మీ అప్ప అంటున్నదిరా, నాకేం దెలుసు ? తులం బంగారం, పట్టుకోక కట్టబెడతానన్నా వంటగా." అని పేరమ్మగారి కమతగోడు ఈచ్చరయ్యా.

"అరేయ్, మాట అని యెనక్కి దీస్తివా పరువు బోద్దిరా." అని అంతా.

"ఈల్ల మొకం, యీల్ల మాటలకేంగాని" - గోపన్నకు వూళ్ళో కొత్తగా ఏర్పడిన మంగలినాంచారు కొడుకుల బ్యాండు మీదే లంకించుకొన్నది మనసు. తోటివాడు యెంకట్రత్నం గూడా తన పెళ్లికి బ్యాండు బెట్టించి మజాజేశాడు. ఏం, తనకు లేని ఆస్తి ఆడికెడ్నించి వచ్చిందో??

## 4

రెడ్డిగోరిచ్చిన రెండు బస్తాలధాన్యం, ముందే తీసుకొన్న ఏరువాక పున్నంనాటి జీతం యిరవై రూపాయలూ, తన కాడవున్న ముప్పైరెండు రూపాయలూ, (అచ్చంగా రాణిమార్కి రూపాయలు గావు, కొత్త నోట్లూ వున్నాయి) - "ఒక మూలకు జాల్లేదు."

శ్రీ [illegible]

"సివరికి" సీరాల యెంకటసామి, వూళ్ళోకల్లా వడ్డీలిచ్చే కోమటి సావుకారు, యేలుముద్దరకింద, యిచ్చిన వంద రూపాయలు బాకీతో - కమతగాళ్ళ సవాళ్ళను, తన యాప్పితాన్నీ నిర్విఘ్నంగా పెళ్లిలో జరిగించి తీర్చాడు - యిచిక పాత గోత యిల్లూ నిలబెట్టదలుచుకొన్న పిల్ల సుల్తాన్ - "ఇసికపాతర్ల బాలగోపన్న", కొత్త పాలెంగ్యాము కాపురస్థుడూ పెద్దరెడ్డిగోరి కమతగాడు. పెళ్లి అయినాక పందిట్లోనే బ్యాండు విని, గోపన్న, ఈచ్చరయ్య యీపుమీద పెద్ద చరుపు చరిచాడు.

## 5

మొగపిల్లాడు బుడతాడని గోపన్న సంతోషం దాచుకోలేక "అనువాయ్-మా బాబు పేరెడదామే బుద్దోడికి" అన్నాడు.

హనుమాయి నవ్వుకుంది; గాని ముందున్న సంగతి ఎవరికి తెలుసు ? పొదలో నల్లత్రాచల్లే కాలం దాక్కొన్నది, అనూయతో.

హనుమాయి అడపిల్లను కనలేక కన్నది. ఎనికల మంత్రసాని దీ, కడుపులో నే జచ్చిన పిల్లను బైటికి లాగిందిగాని అనుమాయి, మూడురోజుల్లోనే వాయిగమ్మి పిల్ల దారినబోయింది.

గోపన్న ఏడ్చాడు. ఏడ్చాడు.

బుడ్డోడు పుట్టలేదు. అనుమాయి తనకిక లేదు. మళ్ళీ ఏడ్చాడు. రెడ్డిగారి పొలం పన్లు కుంటుబడకుండానే ఏడ్చాడు నెలలు. నెలలు.

## 6

ఇంకా "అనుమాయిని దలుసుకొనే" కళ్ళ నీళ్లు బెట్టుకొంటున్నాడని, తన కూతురు ఆదెమ్మకింగా పెళ్ళిజెయ్యాలని సినరామసెంద్రయ్య-ఆ రోజు ప్రొద్దుటేళ గోపన్నను సముదాయించాడు.

కాని అనుమాయిది కలలాంటి దుఃఖంగా మారింది గోపన్నకు-పదినెలలు గడిచినాక.

ఇప్పుడు ఆ దుఃఖాన్ని మొయ్యటం, భూదేవికి ఒంటిగా పొలం దున్నుతూ తనబరువు గుండె విప్పిచెప్పటం, చెట్లలాగా ఆకులు రాల్చి, ఎండి, తిరిగి చిగురెయ్యటం, డొంకమలుపుల్లో గూర్చొని పెద్దగా రోదించటం—గోపన్నకు బహు సామాన్యమైన సమస్యలైపోయినై—కాలం గాయాల్ని మాన్పుతుంటే.

* * *

ఇప్పుడు బరువు గుండెలో కాదు—అంతరాత్మలో. దుఃఖం, విచారం మనోక్షేత్రంలో గాదు—అంతరాత్మలో. అంతరాత్మ: అంతరాత్మ!

ఇప్పుడు తను ఎండిపోతున్నాడు. తిరిగి చిగిర్చటం లేదు.

డొంకమలుపుల్లో తన నీడ తననే వెంటాడుతోంది. తన పెదిమల్ని తను నమ్మలేని గోపన్న అయిపోయాడు. తన ఛాయ తనకు శత్రువై పోయింది. పాతగోపన్న వున్నాడో లేడో. కొత్తగోపన్న యిప్పుడు—ఒక యుద్ధరంగం. అంతస్సంఘర్షణకు రణస్థలి.

అవును. అవును. అవును. ఎట్లా జరిగిందో?

## 7

కోమటి యెంకటసామి వత్తిడి ఎక్కువైపోయింది.

"అంత తీర్చలేని మగాడివి ఏలుముద్రను గుడ్డెద్దులాగా లగాయించావే" అన్నాడు నాలుగుసార్లు వడ్డీ తీసుకొని, కాగితంమీద జమ రాయించకుండా.

"యిదుగో, గోపన్నా! పదిరూపాయలు పోతే పోయింది. పోలీసు హెడ్డును పిలిపిస్తా, తరవాత నీ యిష్టం, అట్టా గిట్టా గంటే లాభం లేదు. ఆ హెడ్డు యీహెడ్డు గాదు - పోలీసు హెడ్డు - మెరిగల యెంకణ్ణి బట్టిన హెడ్డు. జాగర్త. వాడబ్బ కక్కు, కక్కమంటే కక్కాలి."

గోపన్న పోలీసులతో ఎప్పుడూ మాట్లాడలేదు. వాడ్రేవు వెళ్ళి పరివికట్టి బండి తోలుకొస్తున్నప్పుడల్లా, బాపట్లలో గనబడే పోలీసుల్ని తప్పించుకోటానికి మూడుకురోడ్లు తప్పించాడే.

మెరిగల యెంకడు మునసబుగారింటికి కన్నంవేశాడని...ఆ దృశ్యం చూశాడు. తను శాయమ్మగారి మత్తు దున్నను గూడా అట్లాకొట్టివుండడు. బాబో, వాడివొళ్ళంతా ఒక పుండయింది. ఆ పోలీసులేనా? అవును. అనుమానమేముంది? ఎక్కడుంది అసలు?

గోపన్నను భయంతిన్నది. నమిలింది. మింగింది. వారాలకు వారాలు నిద్రబోలేదు. కలవరించాడు. జ్వరంవచ్చింది. వానలో తడిశాడు. అసలుఫాయిదాల్తో మూడొందల యెనభై రూ. పదమూడణాలయిందా? ఎక్కడ తేగలడు? ఏదీ దారి? అన్నం తినలేదు. తన భయాన్ని తనలో మింగాడు. భయంతో వణికేడు. మనుషుల ముఖాలు తప్పించాడు. యింతలోనే రెడ్డిగారి పెద్దకొడుకు పట్నంనుంచి సెలవలకని యింటికొచ్చాడు.

"గోపీ!" - "నీపేరు బాగుందోయ్ గోపీ!" అంత మెత్తని యెన్న పూసలాంటి మనస్సు అయింది.




"ఏడిత్తే సచ్చింది తిరిగొచ్చుద్దంటరా"

తెలుగు క్రాసువర్డు పజిలు నెం 3. కాకినాడ.

## తప్పక గెలవండి రూ 1000 గ్యారంటీ

రైటు ఆన్సరుకి 500/- ఒకతప్పుకి 250/- రెండుతప్పులకు 150/- మూడుతప్పులకు 100/-
31 కూపన్లు పైగా పంపినవార్కి ప్రత్యేక బహుమతులు యివ్వబడును.
బహుమతులిచ్చే సొమ్ము రూ. 1000/- లున్నూ కీసొల్యూషనూ కాకినాడ కోఆపరేటివు సెంట్రల్ బ్యాంకిలో డిపాజిట్టు చేయడమైనది.

**ఆధారములు** ముగింపు తేదీ 15-9-52 **ఆధారములు**




### అడ్డము

1. గంగాదేవి కుమారుడు.
2. కొందరికి ప్రియమైన దైవము.
3. ఉపనయనము.
4. పురుషులువశింపుకొఆకే దీనిని పుట్టించెనని కవులంటారు.
6. సరసులకు శుభకార్యము లందు యిది వుంటేనే గాని తృప్తితీరదా?
7. బాటసారులకు ప్రభుత్వమువారు వీనిని అచ్చటచ్చట వుచితముగా యేర్పాటు చేయుట మంచిది.
8. మనకంటే పెద్దవారైన పరాయిస్త్రీలను యీ విధముగా పాటించవలెను.
10. ఇది కంటిలో పడిన చాలా ప్రమాదము.
11. మనము స్వార్థపరులమాటలు వినకుండా వుంటే దీనిని పొందలేము.
12. ఇది చేయువారిని శిక్షించెదరు.
13. ఇదిలేని కూరలు రుచించవు.
15. వీనినిలోహముతో తయారుచేయుదురు.
16. కుడుపులు, దిద్దుపాట్లువున్నా, ప్రవేశరుసుము పంపని కూపన్లు యిలా చేయుదుము.
18. ఇదివచ్చేవరకు బ్రతుకుట చాలా వుత్తమమైన వాడని చెప్పవచ్చును.

### నిలువు

1. మన దేశమును దాస్యము నుండి విముక్తి గావించిన అమరజీవుడు
2. ఇది ఒక్కొక్కప్పుడు బెణుకుచుండును.
3. కొందరు వీటిని అమ్ముకొని జీవనోపాయము చేయుదురు.
5. వన్నెకెక్కిన ఆంధ్రమహాకవులలో నొకడు.
6. ఈమె విశ్వామిత్రుని తపస్సు భంగము కలిగించినది.
7. వీటిని మనమందరము ఎక్కువగా వాడుట మంచిది.
9. ఎంతటివారైనను ఎప్పటికైనను యీ రూపము పొందవలసినదే.
14. మహత్తరమైన ప్రభావము కలవాడు.
17. క్రూరుడు దీనిని పాటించకుండా మసులును.

19. సృష్టికర్త.
20. కొందరికి యీరకముబట్టలంటేయిష్టము
21. ఇది కాళ్ళకు గ్రుచ్చుకొనకుండా చెప్పులువాడుట మంచిది.
22 ఇదిలేనిదే వ్యవసాయము సాగదు.

**నిబంధనలు:** ప్రవేశరుసుము కూపను 1 కి 0-8-0 చొ॥ గాని రూ. 1-0-0 కి 3 కూపన్లు చొ॥న గాని ఎన్నియైనను తెల్లకాగితముపై గళ్లుగీసి వ్రాసిపంపవచ్చు. అచ్చు కూపన్లు కావలయువారు మాకు వ్రాసిన యెన్నియైనను వుచితముగా పంపెదము. సిరాతోనే వ్రాయవలెను. కుడుపులు, కొట్టివేతలు వున్న కూపన్లు రద్దుచేయబడును. ఒక్కరు ఒక్క బహుమతికంటె అర్హులుకారు. ప్రవేశరుసుము మనియార్డరుద్వారాగాని, పోస్టలు ఆర్డరుద్వారాగాని ముగింపు తేదీకి ముందుగాని, ఆ రోజునకుగాని అందేలాగున పంపవలెను. *M. O.* రశీదు కూపన్లుతో పంపాలి. పజిలు గైడు కావలసిన వారు 0-4-0 పోస్టు బిళ్ళలు పంపినవారికి పంపెదము.

నెం 2 కీ సొల్యూషను 3-9-52 వ తేదీ ఆంధ్రపత్రికలో ప్రచురించెదము. ఏజంట్లు కావలెను.

తెలుగు క్రాసువర్డు పజిలు నెం 3
జగన్నాథపురం, కాకినాడ.


"గోపీ - రేపు తోటకు వస్తాను. మన భోజనం అన్నీ అక్కడే. తేగలు, ముంజెలు, తేనెపట్లు...అదేపని రేపంతా."

* * *

తోటలో అబ్బాయిగారు కోటుతీసి నిమ్మచెట్టుకు తగిలించమన్నారు. కోటు బరువుగా వుంది. జేబులు తడివిచూశాడు. ఒక జేబులో చేతిగడియారం గొలుసుతో సహావుంది. రొండో జేబులో తోలుసంచీ. దాంట్లో నోట్లు, డబ్బు !!!

గోపన్నకు ఆ ఆలోచనతోనే ముచ్చెమటలు పోసినై. తనను తాను తిట్టుకొన్నాడు. తిను చావనన్నా చస్తాడుగాని అల్లాంటి పనా !

* * *

ఇంటికొచ్చినతర్వాత కోమటి షావుకారు తిరిగి కబురు చేశాడు. వెళ్ళాడు, రేపే హుండు వస్తున్నాడని వినటానికి.

చచ్చిపోదామని కాలవదాకా పోయిన గోపన్న యింటికి తిరిగొచ్చాడు.

## 8

రెడ్డిగారి పెద్దబ్బాయిగారు డబ్బు దాచుకొనే పట్నం తోలుసంచి పోయింది. కోమటి వెంకటసామికి ఆవేళే రొండొందల రూపాయలు గోపన్నద్వారా ముట్టినవి.

"ఎక్కడ కన్నం వేశావురా గోపన్నా!" అన్నాడు పైకం గల్లాపెట్టెలో దాచమని పెళ్ళాంచేతి కిచ్చిన షావుకారు.

గోపన్న వులిక్కిపడ్డాడు. అయిపోయిందనుకొన్నాడు. నిన్ననే కాలవలో ఎందుకు దూక్కపోతిని? అని తిట్టుకొన్నాడు.

"లేదు సామీ...మా దొరకాడ బదులుచ్చుకున్నా..."

షావుకారు తిరిగి ప్రశ్నించలేదు.

"మరి నో...ట్లో" అని నీళ్లు మింగాడు- గోపన్న.

"రేపు లెక్కచూస్తాలే, పో... యింకా యివ్వదేలింది చూడాలి."

* * *

ఇంటికెళ్లంగానే గల్లంతూ, తనను రెడ్డిగారు తన్ని పర్సు తెమ్మంటం, మునసబుగారొచ్చి వేపచెట్టుకు రెక్కలు విరిచి కట్టటం, పదిమందీ తనమీద వుమ్మేయటం... అంతా వూహించుకుంటూ గోపన్న రెడ్డిగారి గొడ్లసావిడిదాకా వచ్చి పొంచి చూశాడు. కాని అటువంటి గల్లంతేమీ లేదు సరిగదా అబ్బాయిగారు పిలిచి "రేపు గూడా తోటలో ముంజెలు తీయించ" మన్నారు.

* * *

ముంజెలు తిన్నాడు రమణారెడ్డి. మామూలుగానే నవ్వేడు. దూడల్తో ఆడుకొన్నాడు. ఏతామెక్కి తొక్కాడు. కాని తనను డబ్బుసంచీ గురించి అడగలేదు.

దానితో గోపన్నలో అగ్ని బయలుదేరింది. తనను కాల్చే అగ్ని.

దానితో తన నీడ తనకు శత్రువై కూర్చుంది.

దానితో తనలోని సైతాన్లకూ దేవతలకూ యుద్ధం ప్రారంభమైంది.

గోపన్న తిండి మానేశాడు. దేవుళ్ళకు మొక్కుకున్నాడు. ఏమనో? ఎందుకో? ఏమిటో? తనకే తెలీదు. ఆ అగ్ని, అదృశ్యమైన ఆ అగ్ని అంత నెమ్మదిగా, కరుణ లేకుండా గోపన్నను కాల్చివేయసాగింది. దాని అర్థం గోపన్నకు అర్థంకాలేదు.

## 9

పిచ్చివాడై డొంకలన్నీ తిరిగాడు. గట్ల మీద అకారణంగా పరుగెత్తాడు. ఈచ్వరయ్యను అమాంతం కావులించుకున్నాడు.

కాని తన అంతరాత్మను కాల్చుతోన్న ఆ అగ్ని అర్థం ఎవరూ చెప్పలేదు. చెట్ల ముందు, గ్రామదేవత ముందు, గంగాదేవి ముందు, ధ్వజస్థంభం ముందు, హనుమాయిని కాల్చేసిన చితి బూడిదముందు గంటలకు గంటలు మూగగా నిలబడ్డాడు. జవాబు రాలేదు. అసలు ఏ ప్రశ్నకని జవాబు?

"అరే, దొంగముండాకొడకా!" అని రమణారెడ్డి తనను తిడితే ఎంత బాగుండేది? మునసబుగారిచ్చే శిక్షైతే యింకెంత తేలికగా వుండేది? కాని...యీ చిరునవ్వు, యీ నిశ్శబ్దం, యీ పట్నం నాగరికుడి పిలుపు!!! భరించలేక, ఒక్కొక్క రాత్రిని వెయ్యిరాత్రిళ్లుగా గడిపాడు గోపన్న.

* * *

రమణారెడ్డిని పంపించటానికి స్టేషనుదాకా బండిగట్టేడు గోపన్న. తను సామాను మోసుకొని ప్లాటుఫారంమీద నిలబడ్డాడు- మూడుమూరల నిడుమోలు ప్లాటుఫారంమీద.

బండి వస్తున్నది చాలా దూరంలో. రమణారెడ్డి గోపన్న భుజాన్ని చరిచాడు.

"గోపీ...ఆ డబ్బు చాలిందా? కావల్సివస్తే, యీమాటు నన్నడుగు." అన్నాడు.

అంతే! బండి వచ్చింది. నవ్వుతూ ఎక్కి, చేతులు వూపుతూ వెళ్లిపోయాడు.

గోపన్న నిశ్చేష్టతనుండి మేల్కొని బండివెంట పరుగెత్తాడు. కాని అప్పుడే మైలు దాటిపోయింది. ఆయన కాళ్ళమీద పడదామని, వుద్రేకం వచ్చింది. కాని పట్టాలమీద బండి వెళ్ళిన దిక్కుగా సాష్టాంగప్రమాణం చేశాడు. ఆ కళ్ళలో నీళ్ళు, ఆ గుండెలో బరువు, ఆ ఆత్మలో అగ్ని కొత్త రూపాలను, కొత్త సత్యాలను కొత్త లోకాలను చూపెట్టేయి.

గోపన్న తిరిగి వూళ్ళో కనిపించలేదు.

## 10

"అరే, ఈచ్వరా, మన గోపు గోసాయాళ్ళలో గలిశాడంటాంరా జనం"- అని ఎర్రమాగాణోళ్ళ సినరామసెంద్రయ్య, పేరమ్మగారి కమతగోణ్ణి, ఈచ్వరయ్యను సంవత్సరమైనాక ప్రశ్నించాడు.

"ఏవోఁనే సిన్నయ్యా! ఆడి మనుసు అంతి మెత్తందే."

"మా ఆదినిచ్చి తిరిగి పెల్లిజేద్దావఁని గాదంట్రా మనమంతా అనుకోంది?"

"భైమ్మంగారి మటంలో గనబడ్డాడంట శాయమ్మగోరికి చావణ మాసంలో! ఆడికింకేం పెల్లే సిన్నయ్యా?" ★

కవల పిల్లలలో ఒకడు తల్లి వద్దకు ఏడుస్తూ వెళ్లాడు.

తల్లి:- ఏరా సోమూ, ఎందుకేడుస్తున్నావ్?

సోము:-అమ్మా; నాన్నే ఇందాక రామూగాడికి బిస్కట్టు పెట్టాడు. అది చూసి నాక్కూడా పెట్టమని అడిగాను. 'వెధవా ఇప్పుడేగా నీకు పెట్టింది,' అని మళ్ళీ రాముగాడికే బిస్కట్టు పెట్టాడునాన్న."

* * *

భార్యా భర్తలు తీవ్రంగా దెబ్బలాడుకున్నారు.

భర్త:- ఛీ! ఎందుకీ వెధవ బ్రతుకు? ఇదుగో ఇప్పుడే పోయి చెర్లోపడి చస్తాను.

భార్య:- ఆగండి - అంత పని చెయ్యకండి. మీ కన్నే ఈత రాదు.

భర్త:- (చటుక్కున ఆగి) అవునేవ్. నిజమే.

* * *


సి. కె. సెన్ అండ్ కంపెనీ లిమిటెడ్.

1878 నుంచి ఆయుర్వేద ఔషధములు, ఆసవములు, అరిష్టలు, తైలములు, ఘృతములు, దేశీయ ఔషధములు, పరబతులు మొదలైనవి తయారు చేయుచున్న వారు.

మాలతీ రసాయన్

అతి మూత్రవ్యాధికి, ఇతర మూత్ర సంబంధ దోషములకు ప్రత్యేకౌషధము. మూత్రవిసర్జనమును చక్కపరచి చక్కెరను, అల్బుమెన్‌ను చేరనివ్వదు.

సంజీబన్ రసాయన్

నపుంసకత్వమును, నరముల బలహీనతకు ప్రత్యేకౌషధము. కృశింపును అరికట్టి అండక్షయమును నివారింప పటుతరముగ పనిచేయును. ఇవి రెండు లేక ఎక్కువ ఔషధములుచేరిన ప్రిస్కిప్షనుల రూపమున లభించును.

జబాకుసుమ్ హౌస్
కలకత్తా 12.



